www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## జగిత్యాలలో ప్రేమకథ దారుణాంతం..

- ప్రేమ వ్యవహారం రక్తపాతం
- ఇన్‌స్టాగ్రామ్ పోస్టుతో ఉద్రిక్తత
- సతీష్‌పై కర్రల దాడి.. అక్కడికక్కడే మృతి
- ముగ్గురిపై హత్య కేసు నమోదు, గాలింపు కొనసాగింపు

**సిద్దిపేట (పవర్), జగిత్యాల:**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో ప్రేమ వ్యవహారం దారుణానికి దారితీసింది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఎదురగట్ల సతీష్ (25)ను, అతని ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హతమార్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సతీష్, అదే గ్రామానికి చెందిన ఓ యువతితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన ఆమె బంధువులు పలుమార్లు హెచ్చరించారు. ఆ యువతికి మరో వివాహ సంబంధం చూస్తున్న నేపథ్యంలో, ఈ ప్రేమను కొనసాగించొద్దని సతీష్‌ను వారించారు.

అయితే కలత చెందిన సతీష్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతి ఫొటో పెట్టి, తాను ప్రేమిస్తున్నానని ప్రకటిస్తూ, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరాదని సందేశం పోస్ట్ చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి బంధువులు, శనివారం రాత్రి సతీష్ ఇంటి దగ్గరికి వెళ్లి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాల కారణంగా సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల గ్రామీణ పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం - ముగ్గురు నిందితులు నధారి వినంజీ, శాంత వినంజీ, జలాల్పై హత్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించగా, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

సంపుటి: 01 | సంచిక: 158 | హైదరాబాద్ | మంగళవారం | 30-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు




## పేదల కోసం కీలక అడుగు..

- మోతినగర్, మింట్ క్యాంపస్‌లో కొత్త క్యాంటీన్‌లు ప్రారంభం
- ఒక్కో అల్పాహారం రూ.5, భోజనం రూ.5కే
- GHMC నుంచి భారీ సబ్సిడీ – నెలకు రూ.3 వేల ఆదా
- త్వరలో గ్రేటర్ హైదరాబాద్‌లో 150 క్యాంటీన్‌లు

**సిద్దిపేట (పవర్) , తెలంగాణ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలో పేదలు, అడ్డా కూలీలు, చిన్న వ్యాపారులు, నిరుద్యోగులు, ఆటో డ్రైవర్లకు భరోసా కలిగించేలా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సామాజిక న్యాయం, సంక్షేమం పట్ల కట్టుబాటుతో ప్రభుత్వం "ఇందిరమ్మ క్యాంటీన్‌లు" సంఖ్యను పెంచుతూ, కొత్త కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది.

మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్ ప్రాంతాల్లో ఏర్పాటైన కొత్త ఇందిరమ్మ క్యాంటీన్‌లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్లు బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్,

మిగతా 2వ పేజీలో..

# ఆకాశాన్ని ముద్దాడిన బతుకమ్మ





- గిన్నిస్ రికార్డు సాధించిన సంబురాలు
- ఏక కాలంలో రెండు వరల్డ్ రికార్డులు సొంతం
- సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా ప్రపంచానికి మహిళా శక్తిని చాటిన తెలంగాణ

**సిద్దిపేట (పవర్) , రంగారెడ్డి (సెప్టెంబర్ 29):**







### బీజేపీ బలహీనంగా లేదు.. బలంగా ఉంది..



- తెలంగాణలో బీజేపీ పార్టీ బలంగా ఉంది.
- స్థానిక ఎన్నికలకు పూర్తి సిద్ధం
- 42% రిజర్వేషన్లకు మద్దతు, ప్రభుత్వాన్ని విమర్శ
- నెం.1గా నిలవగలమని ధీమా
- రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

2



### ప్రకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ

- పూలతో ఘనమైన బతుకమ్మలు, ఆటపాటలతో సంబరాలు
- మహిళల ఐక్యతకు ప్రతీక.. బతుకమ్మ పండుగ
- ప్రకృతి పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం

2

## రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించినట్టుగా ఉంది సీఎం తీరు..



- "రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించినట్టుంది సీఎం తీరు"
- కేటీఆర్ సెటైర్
- గ్యారంటీ కార్డులతో ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్‌పై విమర్శ
- ప్రతిగా బీఆర్ఎస్ 'బాకీ కార్డు' పంపిణీకి సిద్ధం
- స్థానిక ఎన్నికల్లో గెలుపు ధీమా.

2

### కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు




2

- కాంగ్రెస్‌ని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ కుట్ర
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్.
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం.



2

### సజ్జనార్ లాస్ట్ వర్కింగ్ డే సాధారణ ప్రయాణం..

- ప్రజా రవాణాపై సజ్జనార్ అనుబంధం
- ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణం
- రాష్ట్రంలో కీలక అధికారుల బదిలీలు
- హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు

## నెలకు 9 లక్షలు జీతం..



2

- పైరసీ రాయుళ్ల కలెక్షన్ మామూలుగా లేదుగా
- హైదరాబాద్ పోలీసులు షాకింగ్ రివీల్
- నెలకు 9 లక్షలు జీతం తీసుకున్న పైరసీ రాయుడు
- ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి 2023లో రూ.22,400 కోట్లు నష్టం
- టాలీవుడ్‌కి 2024లో రూ.3,700 కోట్లు నష్టం



## ప్రకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు
- పూలతో ఘనమైన బతుకమ్మలు, ఆటపాటలతో సంబరాలు
- మహిళల ఐక్యతకు ప్రతీక.. బతుకమ్మ పండుగ
- ప్రకృతి పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం

**సిద్దిపేట (పవర్), హైదరాబాద్:**

ప్రకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని అక్కాచెల్లెళ్లందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తీరొక్క పూలతో తయారు చేసిన ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలందరూ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని అన్నారు. ఈ పండుగ ప్రజల సాంస్కృతిక వైభవం, మహిళల ఐక్యతను చాటి చెప్పడంతో పాటు, అనేక సామాజిక అంశాలతో నిండి ఉందన్నారు. ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను తొమ్మిది రోజుల పాటు రాష్ట్రమంతటా అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బతుకమ్మ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి, సరూర్ నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుందని సీఎం అన్నారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని .. చెరువులు, కుంటలను పదిలంగా కాపాడి భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిస్తుందని.. అందుకే బతుకమ్మ చెరువును పునరుద్దరించిందని గుర్తు చేశారు.

---



## సజ్జనార్ లాస్ట్ వర్కింగ్ డే
# సాధారణ ప్రయాణం..

- ప్రజా రవాణాపై సజ్జనార్ అనుబంధం
- ఆర్టీసీ బస్సులో సాధారణ ప్రయాణం
- రాష్ట్రంలో కీలక అధికారుల బదిలీలు
- హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనర్ బాధ్యతలు

**సిద్దిపేట (పవర్), హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనా మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో, పలువురు కీలక అధికారులు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇప్పటివరకు పనిచేసిన వీసీ సజ్జనార్, తన పదవీకాలంలో చివరి రోజును సాధారణ ప్రజల మాదిరిగానే గడిపారు. ప్రజా రవాణాపై తనకున్న అనుబంధాన్ని వ్యక్తం చేస్తూ, సజ్జనార్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. హైదరాబాద్ లక్డీకాపుల్‌లోని టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి 113 I/M రూట్ బస్సులో ఎక్కి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్ వరకు ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా యూపీఐ ద్వారా చెల్లింపు చేసి కండక్టర్ వద్ద నుంచి టికెట్ తీసుకున్నారు. ప్రయాణంలో సహ ప్రయాణికులతో ముచ్చటిస్తూ, వారి అనుభవాలు, సమస్యలు, ఆర్టీసీ రవాణా సదుపాయాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, పలువురు కీలక ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల స్థానచలనం జరిగింది. ముఖ్యంగా శాంతిభద్రతల నిర్వహణ, పోలీస్ వ్యవస్థ బలోపేతం, ట్రాఫిక్ నియంత్రణ వంటి విభాగాలపై దృష్టి సారించేందుకు కొత్త నియామకాలు చేపట్టబడ్డాయి. హైదరాబాద్ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టగా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ ను నియమించారు. అక్టోబర్ 1న ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వీసీ సజ్జనార్ పేరు చెప్పగానే రాష్ట్ర ప్రజలకు గుర్తొచ్చేది.. ఆయన క్రమశిక్షణ, శాంతిభద్రతల పట్ల చూపే కట్టుదిట్టమైన వైఖరి.

ఐపీఎస్ అధికారి హోదాలో పలు కీలక విభాగాల్లో పనిచేసిన ఆయనకు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు తిరిగి స్వీకరించడం, సిటీ శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలు, సైబర్ క్రైమ్ నియంత్రణ వంటి అంశాల్లో ఆయనపై పెద్ద ఎత్తున అంచనాలు ఉన్నాయి. తన చివరి రోజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సాధారణ ప్రజలతో కలసిపోవడం ద్వారా సజ్జనార్ ఇచ్చిన సందేశం స్పష్టమే - ఏ పదవిలో ఉన్నా ప్రజలతో అనుబంధం కొనసాగుతుందని. హైదరాబాద్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టబోయే సందర్భంలో, ప్రజల మధ్య సాన్నిహిత్యం ఆయనకు మరింత బలం చేకూర్చనుంది.

---



# వీర తిలకం

దుబాయ్ లో జరిగిన భారత్ పాకిస్థాన్ మ్యాచ్ విజయం అనంతరం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న తిలక్ వర్మకు ఘనస్వాగతం

---

# నెలకు 9 లక్షలు జీతం..

- పైరసీ రాయుళ్ల కలెక్షన్ మాములుగా లేదుగా
- హైదరాబాద్ పోలీసులు షాకింగ్ రివీల్
- నెలకు 9 లక్షలు జీతం తీసుకున్న పైరసీ రాయుడు
- ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి 2023లో రూ.22,400 కోట్లు నష్టం
- టాలీవుడ్‌కి 2024లో రూ.3,700 కోట్లు నష్టం
- బెట్టింగ్ యాప్‌లు, క్రిప్టో లింక్ బయటపెట్టిన సీపీ.

**సిద్దిపేట (పవర్), హైదరాబాద్:**



హైదరాబాద్ పోలీస్ కమిషనర్ CV ఆనంద్ పైరసీ రాయుళ్ల విషయమై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సినిమాల పైరసీపై లోతైన దర్యాప్తు చేసి దేశంలోనే తొలిసారిగా ఒక పైరసీ ముఠాను పట్టుకున్నామని తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. పైరసీ కారణంగా సినీ పరిశ్రమ భారీగా నష్టపోతోందని సీపీ వివరించారు. 2023లో దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమకు రూ.22,400 కోట్లు, 2024లో తెలుగు పరిశ్రమకు రూ.3,700 కోట్లు పైరసీ వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. పైరసీ సినిమాల వల్ల ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు కూడా అలవాటు పడుతున్నారని ఆయన చెప్పారు. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులిచ్చి ప్రోత్సహిస్తున్నారని, పైరసీ మూవీల ద్వారా తమ యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడు తమిళనాడులోని కరూర్ చెందిన సిరిల్ అని పోలీసులు గుర్తించారు. అతను 2020 నుంచి నాలుగు పైరసీ వెబ్‌సైట్‌లను నడుపుతున్నాడు. కంప్యూటర్ సైన్స్ చదివిన సిరిల్ సులభంగా డబ్బు సంపాదించడానికి ఈ మార్గాన్ని ఎంచుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఏజెంట్లను నియమించుకుని అన్ని భాషల సినిమాలను పైరసీ చేస్తున్నాడు. హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో ఉన్న మంత్ర మాల్ థియేటర్‌లో జానా కిరణ్ కుమార్ అనే వ్యక్తి హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో సినిమాలను రికార్డ్ చేశాడు. స్క్రీన్ ఆఫ్ అయినప్పటికీ వీడియో రికార్డ్ చేసే యాప్‌లను ఉపయోగించి ఎవరికీ అనుమానం రాకుండా ఈ పని చేశాడని తెలిపారు.

22 ఏళ్ల అశ్విని కుమార్ అనే మరో నిందితుడు డిజిటల్ మీడియా సర్వర్లను హ్యాక్ చేసి సినిమాలు అప్‌లోడ్ చేస్తున్నాడు. ఇతను 1020 సినిమాలు నేరుగా సర్వర్లను హ్యాక్ చేసి అప్‌లోడ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇతను కేవలం సినిమాలకు సంబంధించి మాత్రమే కాకుండా ప్రభుత్వ విభాగాల వెబ్‌సైట్‌లు, ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేయగల సామర్థ్యం కలిగి ఉన్నాడని తెలిపారు. ఈ నిందితులు బిట్‌కాయిన్‌లు, క్రిప్టో కరెన్సీ రూపంలో డబ్బులు తీసుకుంటున్నారు. ప్రతి సినిమాకు 300 నుండి 400 డాలర్లు సంపాదిస్తున్నాడు. ఈ డబ్బును భారతీయ కరెన్సీలోకి మార్చుకోవడానికి అశ్విని కుమార్ అనే వ్యక్తి సహకరిస్తున్నాడు. బెట్టింగ్ యాప్‌లైన 1xbet, 4ra bet, rajbet, Parimatch నిర్వాహకులు సిరిల్‌కు నెలకు రూ.9 లక్షల జీతంలాగా ఇస్తున్నారు. పోలీసులు సిరిల్ వద్ద కుబేర మూవీతో సహా అనేక సినిమాలను, అలాగే 10 క్రిప్టో కరెన్సీ వాలెట్‌లు, మూడు బ్యాంకు ఖాతాలను గుర్తించారు. అశ్విని కుమార్ ఇంటి చుట్టూ 22 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నాడని, పోలీసులు రావడం చూసి తన ఫోన్ డేటాను డిలీట్ చేశాడని, కానీ హార్డ్ డిస్క్‌లో ఉన్న డేటాను మాత్రం డిలీట్ చేయలేకపోయాడని సీపీ తెలిపారు.

---

# పేదల కోసం కీలక అడుగు..

**మొదటిపేజీ తరువాయి**




పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి, మేయర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వయంగా లబ్ధిదారులకు అల్పాహారం వడ్డించగా, అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, పేదలతో కలసి భోజనం చేశారు. వారి సమస్యలు, అవసరాలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ క్యాంటీన్‌లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5కే భోజనం అందించబడుతుంది. ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ.14, భోజనంపై రూ.24.83 సబ్సిడీ ఖర్చు చేయనుంది. దీంతో ఒక లబ్ధిదారునికి నెలకు సగటున రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. ఈ క్యాంటీన్‌ల నిర్వహణ బాధ్యతను "హరే కృష్ణ హరే రామ ఫౌండేషన్" చూసుకోనుంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఈ కేంద్రాలు పేదలకు మాత్రమే కాకుండా, అల్పాదాయ వర్గాల జీవన విధానానికి పెద్ద తోడ్పాటును అందించనున్నాయి.

ప్రారంభోత్సవ సభలో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "గరీబి హటావో" అనే నినాదంతో ఇందిరమ్మ పేదల సంక్షేమానికి జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. అదే స్పూర్తితో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. "హైదరాబాద్ నగరంలోనే ఇప్పటివరకు 60 వేల రేషన్ కార్డులు కొత్తగా పంపిణీ చేశాం. ఇక ఇప్పుడు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్‌లను విస్తరిస్తున్నాం. ఇకపై కేవలం రూ.5కే అల్పాహారం కూడా అందించబడుతుంది" అని మంత్రి స్పష్టం చేశారు.

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ, "ఇందిరమ్మ క్యాంటీన్‌లు పేదలకు, అల్పాదాయ వర్గాలకు పెద్ద ఊరటనిస్తున్నాయి. త్వరలో గ్రేటర్ హైదరాబాద్‌లో 150 కొత్త ఇందిరమ్మ క్యాంటీన్‌లు ప్రారంభించబోతున్నాం" అని ప్రకటించారు. అంతేకాకుండా మహిళా సాధికారత దిశగా, ఈ క్యాంటీన్‌ల నిర్వహణను స్వయం సహాయక సంఘాలకు (SHGs) కేటాయించనున్నట్లు వెల్లడించారు.

ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువలో ఉంది. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇది పెద్ద మేలు చేస్తుంది" అని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ క్యాంటీన్‌ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తే ఇంకా సమర్థంగా పనిచేస్తాయి" అని సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఆహారం ఖర్చులు గణనీయంగా పెరుగుతున్న సమయంలో, రోజుకు రెండు పూటలు కేవలం రూ.10కే తినే అవకాశం కల్పించడం పేదలకు నిజంగా వరం. ముఖ్యంగా అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, నిరుద్యోగులు, వలస కూలీలు ఈ క్యాంటీన్‌ల ద్వారా నేరుగా లాభపడుతున్నారు.

---

## బీజేపీ బలహీనంగా లేదు.. బలంగా ఉంది..
## నెం.1గా మేమే ఉంటాం

- తెలంగాణలో బీజేపీ పార్టీ బలంగా ఉంది.
- స్థానిక ఎన్నికలకు పూర్తి సిద్ధం
- 42% రిజర్వేషన్లకు మద్దతు, ప్రభుత్వాన్ని విమర్శ
- నెం.1గా నిలవగలమని ధీమా
- రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు.

**సిద్దిపేట (పవర్), హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

---

## రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించినట్టుగా ఉంది సీఎం తీరు..

- "రోమ్ తగలబడుతుంటే ఫిడెల్ వాయించినట్టుంది సీఎం తీరు"
- కేటీఆర్ సెటైర్
- గ్యారంటీ కార్డులతో ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్‌పై విమర్శ
- ప్రతిగా బీఆర్ఎస్ 'బాకీ కార్డు' పంపిణీకి సిద్ధం
- స్థానిక ఎన్నికల్లో గెలుపు ధీమా.

**సిద్దిపేట (పవర్), హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేల్ వాయించినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. రాష్ట్రంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదని, అయితే ముఖ్యమంత్రి మాత్రం 'ఫ్యూచర్ సిటీ' కడతామని అంటున్నారని విమర్శించారు. ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని కేటీఆర్ తెలిపారు. వీటితోపాటు ఏ ఎన్నికలు వచ్చినా, పార్టీ వాటిని ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే, అది గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ కార్డులతో ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. దీనికి ప్రతీకారంగా, మనం తయారు చేసిన 'బాకీ కార్డు'ను ఇంటింటికి పంపించాలని ఆయన తమ పార్టీ శ్రేణులకు సూచించారు.

---

## కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని
# మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు

**సిద్దిపేట (పవర్), హైదరాబాద్:**



బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు.

అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.



# అర్జునపట్ల వ్యక్తి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో వేడుకలు

**చేర్యాల, సెప్టెంబర్ 29 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం అర్జున్ పట్ల గ్రామానికి చెందిన సింగపాక లింగం ఆధ్వర్యంలో హైదరాబాదులోని మౌలాలి హౌసింగ్ బోర్డులో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ఈ సందర్భంగా సింగపాక లింగం మాట్లాడుతూ అధ్యక్షునిగా గెలిచిన మొదటి సారిగా నా ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు అన్ని సౌకర్యాలు చేయడం జరిగింది అని దీనికి సహకరించిన పెద్దలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు.. మహిళలు కూడా ఆనందోత్సవాల మధ్య వేడుకలు జరుపుకున్నారు..

# తెలంగాణ కి గర్వకారణం బతుకమ్మ

- **విద్యార్థిని దప్పు శ్రీజ**

**చేర్యాల సెప్టెంబర్ 29 (సిద్దిపేట పవర్)**



తెలంగాణ అస్తిత్వానికి, భౌగోళిక పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావడానికి కారణం మన బతుకమ్మ మొదటి కారణం అని విద్యార్థిని శ్రీజ మాట్లాడారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలను పూజించే గొప్ప సంస్కృతి మనదే అని దాన్ని మనం కాపాడాలని ఆమె గుర్తు చేశారు..శ్రీజ ప్రస్తుతం సిద్దిపేట పాలిటెక్నిక్ కాలేజీలో లో ద్వితీయ సంవత్సరం చదువుతుంది

# యాదగిరి గుట్ట బస్సు డిపో మేనేజర్ ని మురళి కృష్ణను ఘనంగా సన్మానించిన నాయకులు

- **జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి**

సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి : జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి అడగ గానే యాదగిరిగుట్ట డిపో మేనేజర్ వెంటనే స్పందించి దౌలాపూర్ గ్రామానికి బస్సు సర్వీస్ ను వేసినందు కు మేనేజర్ మురళికృష్ణ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ప్రయాణ ఇబ్బందులు చూసి మనస్సు చెలించి గ్రామానికి కాంటోనేంట్ బస్సు డిపో బస్సు నడిపి కొన్ని అనవర్యా కారణాల వల్ల బస్సు రాకుండా కావడం జరిగిందని యాదగిరి గుట్ట డిపో మేనేజర్ మురళి కృష్ణ వెంటనే స్పందించి బస్సు సర్వీస్ వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి కేశమైన మహేందర్ యాదవ్ హనుమండ్ల మనోహర్ కుకునూరి కృష్ణ అన్నేమైన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మతం మారినా ఎస్సీ ఎస్టీ వారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారిచేయకూడదు

- **బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ -గజ్వేల్**

మతం మారినా ఎస్సీ ఎస్టీ వారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారిచేయకూడదని బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మతానికి సంబంధించిన ఎస్సీ ఎస్టీ కులం వారు క్రిస్టియన్ మతానికి మత మార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేయడం వల్లన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు విద్యా స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ప్రభుత్వ ఉద్యోగుల రిజర్వేషన్లు నిజమైన ఎస్సీ ఎస్టీ కులానికి చెందిన వారు ఈ రిజర్వేషన్లు దక్కడం లేదు క్రిస్టియన్ మతానికి మతమార్పిడి అయిన తర్వాత కూడా హిందూ మతానికి చెందిన ఎస్సీ ఎస్టీ కులం సర్టిఫికేట్ పొందుతున్నారని, మత మార్పిడి అయినవారికి ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ జారీ చేస్తే నిజమైన ఎస్సీ ఎస్టీ వారు నష్టపోతున్నారని ఎస్సీ ఎస్టీ సర్టిఫికెట్ కొరకు అప్లై చేస్తే పూర్తి విచారణ చేసిన తర్వాతే సర్టిఫికెట్ ఇవ్వగలరని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్ మండల ప్రధానకార్యదర్శి ఇప్ప స్వామి మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మండల కార్యదర్శి చందు బిజెవైయం నాయకులు అనిల్ మండల నాయకులు గడ్డం నవీన్ మురారి లక్ష్మణ్ మహిపల్ మదు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ వారిది

- **ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పండుగలకు గుర్తింపు దొరకలేదు..**
- **బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించింది కెసిఆరే..**
- **ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను గొప్పగా జరుపుకుంటున్న తెలంగాణ ఆడపడుచులు..**
- **చెరువుల్లో బతుకమ్మలు వేయడంతో కొత్త నీరు శుద్ధి అవుతుంది**
- **సద్దుల బతుకమ్మ సంబురం..**
- **అక్కా చెల్లె లతో ఆత్మీయ పలకరింపు.. అడుగడుగునా సెల్ఫీ జోష్...**
- **సద్దులు తింటూ.. పలకరిస్తూ ప్రజలతో మమైకమైన హరీష్ రావు .**
- **సిద్దిపేట కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్ పై కలియ తిరిగిన హరీష్ రావు.**

ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ వారిదని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం ఆయన కోమటి చెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలను సందర్శించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగలను ఎంతో గొప్పగా జరుపుకుంటూ తెలంగాణ గొప్పతనాన్ని చాటిచెబుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ పండుగలకు గుర్తింపు లభించలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ పండుగలను గుర్తించి అధికారికంగా నిర్వహించారని గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత బతుకమ్మ పండుగకు విశ్వవిఖ్యాతి లభించిందన్నారు. వర్షాకాలంలో చెరువుల్లో కొత్త నీరు వచ్చి చేరినప్పుడు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి వదలడంతో ఆ నీరంతా శుద్ధి అవుతుందన్నారు. ప్రకృతిని ప్రేమించి ఇంత గొప్పగా పండగలు జరుపుకుంటుంటే ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అంతకుముందు కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్లలో హరీష్ రావు కలియ తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రజలు ఆయనతో సెల్ఫీలు దిగడానికి ఎంతో ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా హరీష్‌రావు కుటుంబ సమేతంగా వాటర్ బోటులో షికారు చేశారు.

సద్దుల బతుకమ్మ సందర్భంగా కొమటి చెరువు పై కి సద్దులు తింటున్న వారు హరీష్ అన్న అంటూ పిలిచారు ఆత్మీయంగా పలకరించారు సద్దులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. కోమటి చెరువు అంత కలియ తిరుగుతు ప్రజలతో అక్క చెల్లె ల్లతో ఆత్మీయంగా పల్కరించారు...

**సెల్ఫీ జోష్..**

కోమటి చెరువు కట్ట పై హరీష్ రావు పై మహిళలు అడుగడుగునా అభిమానం చాటుకున్నారు.. అక్కా చెల్లెళ్లు హరీష్ అన్న అంటూ ఆత్మీయంగ దగ్గరికి వచ్చి సెల్ఫీ తీసుకున్నారు.. కోమటి చెరువు తిరుగుతున్నంత సేపు హరీష్‌రావు చుట్టూ సెల్ఫీ లతో హంగామ చేసారు... ఒక్క సారి కోమటి చెరువు కట్ట అంత సెల్ఫీ జోష్‌గా మారింది...















# కరీంనగర్

**కరీంనగర్ లో బతుకమ్మ వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**

# గంగమ్మ ఒడిలోకి చేరిన బతుకమ్మ

- **బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్**
- **దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 29 ప్రతినిధి**
- **| బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో ||***



ప్రకృతిని ఆరాధించి, దైవ సమేతంగా భావించే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. ఈ నేల మీద మొలిచే ప్రతి పువ్వుని తీర్చి దిద్ది గౌరమ్మకు రూపం దిద్ది జరుపుకునే పండుగ....బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజులపాటు సాగే బతుకమ్మ పండుగకు ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ అష్టమి నాడు 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధించడం తరాల నాటి నుండి వస్తున్న మన తెలంగాణ సాంప్రదాయం. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం,ఆప్యాయతలు, భక్తి,భయం చెప్పుకుంటూ ఆడుతూ పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరుగుతారు. ఈ పండగ ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందాన్ని విరజల్లాలని అందరూ సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ గౌరమ్మని వేడుకుంటూ సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మను పేర్చి దుబ్బాక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించిన *బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ మళ్లీ వచ్చే సంవత్సరం మా ఇంటికి రమ్మని గంగమ్మ ఒడిలో చేర్చి సాగా నడిపారు కత్తి కార్తీక




# ఊరంతా ఎస్సీలు రిజర్వేషన్ సర్పంచ్ జనరల్ మహిళ

- **పల్లెటూరి ప్రసాద్**

**సిద్దిపేట పవర్ మీరుదొడ్డి సెప్టెంబర్ 28**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మిడిదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో ఊరంతా షెడ్యూల్ కులస్తులు కాగా ప్రభుత్వం అధికారులు ఎన్నికల కమిషన్ గ్రామస్తును తప్పుతోవ పట్టించడానికి ఎన్నికల రిజర్వేషన్లు జనరల్ మహిళ ప్రకటించడం విడ్డూరమన్నారు. ప్రకటించిన స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు వెంటనే సవరించాలని పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 7జనాభా ప్రకారం,సెక్షన్ 9 రిజర్వేషన్ల గురించి చెప్తుందని అన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో ప్రకటించిన జనరల్ మహిళ రిజర్వేషన్ సవరించి ఎస్సీ మహిళగా ప్రకటించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి, పంచాయతి రాజ్ క్రిమినల్ అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రకటించిన రిజర్వేషన్ సవరించి నూతన నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. రిజర్వేషన్ సవరించకుంటే ఎన్నికను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

# సిద్దిపేట రూరల్ మండలం ZPTC బరిలో పుల్లూరు ఉమేష్

**సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 28**

సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో 1993లో వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. విద్యాబాసం పుల్లూరు లోని ప్రాథమిక విద్యను అభ్యసించి తదనంతరం 6 నుండి 10 వరకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో తొగుట డిగ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో ప్రతిష్టాత్మకమైన కాకతీయ యూనివర్సిటీలో ఎంసీజే మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ జర్నలిజం పట్టా తీసుకొని మరియు పొలిటికల్ సైన్స్ లో మాస్టర్ చేశాడు.

విద్యార్థి ఉద్యమ నేపథ్యం

డిగ్రీలో ఉన్నప్పుడు పూలే అంబేద్కర్ సిద్ధాంతాలకు ఆకర్షితులై అప్పటి స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా మరియు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పనిచేశాడు

సైకిల్ యాత్ర

అప్పటి విద్యార్థి సంఘం చేపట్టిన సైకిల్ యాత్రలు హైదరాబాదులోని అమరవీరుల స్తూపం నుండి కొమరం భీమాసిఫాబాద్ జిల్లా లోని జోడేఘాట్ వరకు ప్రజల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యలు తెలుసుకోవడంలో దాదాపు 3000 కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేయడం జరిగింది.

సిద్దిపేట జిల్లా లో సైకిల్ యాత్ర

సిద్దిపేట జిల్లాలో సైకిల్ యాత్ర చేస్తూ ప్రజల సమస్యల తెలుసుకుంటూ విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటూ జిల్లాలోని దాదాపు 399 గ్రామాలు వేల కిలమీటరులు తిరిగి ప్రజలకి ఓటు విలువ తెలియజేస్తూ జిల్లా మొత్తం తిరగడం జరిగింది. ఉచిత విద్య ఉచిత, వైద్యం అందించాలని జిల్లా మొత్తం సైకిల్ యాత్ర చేస్తూ ప్రజలు ఏదిస్తే అది తింటూ వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.

రాజకీయ ప్రస్థానం

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు

కాన్షిరాం

అంబేద్కర్ పూలే సిద్ధాంతాలకు

ఆకర్షితులై బహుజన్ సమాజ్ పార్టీలో చేరి సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తదనంతరం సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడిగా నిత్యం ప్రజా సమస్యల పైన పోరాడుతూ గత ప్రభుత్వంలో సిద్దిపేట లో మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడించి కలెక్టరేట్ ముట్టడించి విద్యార్థుల సమస్యలపై టీఎస్పీఎస్సీని బోర్డు ను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ధర్నాలు రాశారు చేయడం జరిగింది.

నిరంతరం ప్రజా సమస్యల పైన పోరాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న పుల్లూరు ఉమేష్

2019 ఎన్నికల్లో జడ్పిటిసి ఇండిపెండెంట్గా సిద్దిపేట రూరల్ మండలంలో పోటీ చేశాడు.

స్థానిక సమరానికి సై

సిద్దిపేట రూరల్ మండలం జెడ్పిటిసి కలిసి రావడంతో ఎన్నికలకు సమరానికి సిద్ధమై కచ్చితంగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తూ

ప్రజల ఆశీర్వాదంతో ఈసారి కచ్చితంగా సిద్దిపేట రూరల్ మండలం ఎన్నికల్లో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశాడు.



# హంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 28**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు మిరుదొడ్డి తో పాటు మండలంలోని లింగుపల్లి మల్లుపల్లి అల్వాల మిరుదొడ్డి అందే కొండాపూర్ తో పాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించారు. అత్తవారింటి నుండి ఆడపడుచులు తల్లిగారింటికి వచ్చి కొత్త దుస్తులను ధరించి రంగురంగుల చీరల కట్టుకుని బతుకమ్మలు ఆడుతుంటే ఒకరికొకరు పోటాపోటీగా గంటల తరబడి పాటలు పాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళలు ఆడపడుచులు చిన్నారులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి వాడవాడల నుండి ర్యాలీగా బయలుదేరి ఒకే చోట బతుకమ్మలు పెట్టుకొని ఘనంగా సంబరాలు అంబరాన్ని అంటే విధంగా బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు ఈ యొక్క పండుగలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# గంభీర్ పూర్ లోబతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న అంబేద్కర్ సంఘం మహిళలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 29 ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలో నిగంభీర్ పూర్ గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనం వద్ద.గంభీర్ పూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు చిన్న పెద్ద కలిసి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తీరొక్క పూలతో మహిళా బతుకమ్మలు తయారుచేసి ఆడి పాడారు. ఈ సందర్భంగా గంభీర్ పూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తామని వారు మాట్లాడుతూ... ప్రకృతి మాతను పూజిస్తూ బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం , వార్డు మహిళలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాలనీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా !!

**సిద్దిపేట పవర్:**

ఇందిరమ్మ కాలనీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరీ దేవిని పూజించి, ఆటపాటలతో ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఇందులో మహిళలు, కాలనీవాసులు కలిసి బతుకమ్మలను అందంగా అలంకరించి, సాంప్రదాయ పాటలు పాడతారు, నృత్యం ఆటపాటలతో పండుగను జరుపుకుంటారు. ఈ సంబరాలు తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి.




# భారతదేశం బాల్యవివాహాల రహిత దేశంగా దూసుకెళ్తోంది

- **స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో...**
- ***ఆశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్.నాగరాజు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజామంటలు):**

దేశంలో బాల్యవివాహాలు గణనీయంగా తగ్గాయని జస్టిస్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్సీ) తాజా నివేదిక వెల్లడించినట్లు ఆశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్.నాగరాజు తెలిపారు. ఆయన సోమవారం సికింద్రాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ..బాలికల బాల్యవివాహాలు 69 శాతం, బాలుర బాల్య వివాహాలు 72 శాతం వరకు తగ్గినట్టు టిప్పింగ్ పాయింట్ టు జీరో నివేదిక తెలిపినట్లు పేర్కొన్నారు.అస్సాంలో 84 శాతం, మహారాష్ట్ర-బీహార్‌లో 70 శాతం, రాజస్థాన్‌లో 66 శాతం, కర్ణాటకలో 55 శాతం వరకు తగ్గుదల నమోదయింది. చట్ట అమలు, అవగాహన, విద్యా అవకాశాలతో 2030 నాటికి భారత్‌ను బాల్యవివాహ రహిత దేశంగా మలుస్తాం అని జేఆర్సీ జాతీయ కన్వీనర్ రవికాంత్ విశ్వాసం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమాల్లో ఎన్‌జీఓలు ప్రధాన పాత్ర పోషించాయని నివేదికలో పేర్కొన్నారు. పేదరికం, భద్రతా సమస్యలు, సాంప్రదాయాలు బాల్యవివాహాలకు కారణమని సర్వే తేల్చింది. కాగా బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఆశ్రిత సంస్థ సేవలకు గుర్తింపుగా ఇటీవల జాతీయ స్థాయిలో ఉత్తమ సంస్థ అవార్డు లభించింది. అమెరికాలోని వరల్డ్ లా కాంగ్రెస్ వరల్డ్ జురియస్ట్ అవార్డును జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు చేతుల మీదుగా నాగరాజు ఈ అవార్డును అందుకున్నారు. 2008 నుంచి ఆశ్రిత సంస్థ బాల్య వివాహాల అరికట్టడం,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నివారించడం తదితర సామాజిక రుగ్మతల నివారణకు పనిచేస్తోంది.

# పోతారం లో ఆకట్టుకున్న బతుకమ్మ సంబరాలు ఘనంగా

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 29 ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలో ని పోతారం గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దచెరువు కట్టవద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఆకట్టుకున్న గ్రామ మహిళలు కులాలకు అనుకూలంగా ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించిన వేడుకల్లో మహిళలు చిన్న పెద్ద కలిసిన మరియు గ్రామ మాజీ తాజా సర్పంచ్ గడీల జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తీరొక్క పూలతో మహిళా బతుకమ్మలు తయారుచేసి ఆడి పాడారు. ఈ సందర్భంగా పోతారంగ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తామని వారు మాట్లాడుతూ... ప్రకృతి మాతను పూజిస్తూ బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం , వార్డు మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకొని ప్రజలు

- **మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు**
- **ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు**

**చేర్యాల, సెప్టెంబర్ 29 (సిద్దిపేట పవర్)**

ప్రభుత్వం మంగళవారం బతుకమ్మ వేడుకలు చేసుకోవాలి అని ఆదేశాలు జారీ చేసిన ఆడపడుచులు అందరూ సోమవారమే జరుపుకున్నారు...బతుకమ్మ చీరలు ఇవ్వలేదన్న కోపమో, 2500 వందలు ఇవ్వలేదు అన్న అసహనమో కానీ మహిళలు అందరూ బతుకమ్మని బాధ్యతగా సోమవారమే నిర్వహించారు...ప్రభుత్వం ఇప్పటికీ అయిన వారికి ఇచ్చిన హామీలను నిర్వహించాలని, లేని పక్షంలో ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి మహిళల శక్తిని చూపిస్తారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు..




# సికింద్రాబాద్ కాంగ్రెస్ నేత ఎం.ఆర్. ప్రకాశ్ కన్నుమూత



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (సిద్దిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ బీ బ్లాక్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఆర్. ప్రకాశ్(70) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం సాయంత్రం ఉప్పల్‌లోని టీఎక్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. పీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు పిట్ల కృష్ణ ప్రధాన అనుచరుడిగా ఆయన గుర్తింపు పొందారు. పద్మారావు నగర్ శ్రీ పోల్ బాల్ హనుమాన్ దేవాలయం చైర్మన్ గా పనిచేశారు. తరువాత మర్రి శశిధర్ రెడ్డితో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా వ్యవహరించారు.



# శ్రీ రేణుక.మాత అమ్మవారిని దర్శించుకున్న సూర్య దినపత్రిక జిల్లా స్టాఫర్ సత్తు మహిపాల్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 29 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో ప్రతి యేట అమ్మవారిని దర్శించుకోవడం వల్ల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు దర్శనమిస్తున్నారు అని సంతోషం వ్యక్తం చేసారు.. శ్రీ రేణుకా మాత ఆలయ కమిటీ ఆధ్వర్యం లో చిత్రపటాన్ని బహుకరించి, శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ అధ్యక్షులు ఏల్పుల మహేష్, క్యాషియర్ కొండ్ర యాదగిరి, బతుకమ్మ టీవీ స్టాఫర్ గడ్డం స్వామి, వాచ్మెన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

